ACHIEVEMENT

Visakhapatnam Port Trust handled the highest volume of cargo in a single day on 26-12-2021, wherein 3,70,029 MT of cargo was handled combinedly at Inner harbour and Outer harbour including SPM, through 21 vessels that had worked in port. This is the highest tonnage handled in VPT since its inception duly surpassing the previous best of 3,47,722MT handled through 19 vessels on 02-12-2021.

విశాఖ పోర్ట్ మరో అరుదైన రికార్డును సాధించింది.
ఒకే రోజు పోర్టులో అత్యధిక సరుకును హ్యాండిల్ చేసిన ఘనత.
ఈ నెల 26వ తేదీన రికార్డు స్థాయిలో కార్గోను హ్యాండ్లింగ్.
ఇన్నర్, అవుటర్ హార్బర్, ఎస్ పి ఎం ల నుంచి **3,70,029** మెట్రిక్ టన్నుల సరుకును హ్యాండ్లింగ్ చేసిన రికార్డు సృష్టి.
గతంలో ఒక్కరోజులో **3,47,722** మెట్రిక్ టన్నులు సరుకును హ్యాండిల్ చేసిన రికార్డును తిరగ రాసిన విశాఖ పోర్టు.
సిబ్బందిని అభినందించిన ఛైర్మన్.

# VPA records highest single-day cargo volume

n December 26, the
ort recorded 3,70,029
IT of cargo both at
ner and outer
arbours through
1 vessels

he previous record of
,47,722 MT handled
rough 19 vessels was
December 2019



Ships anchored at the port

HANS NEWS SERVICE
VISAKHAPATNAM

VISAKHAPATNAM Port Authority (VPA) handled he highest single-day volme of cargo.

The port recorded ,70,029 MT of cargo both t inner and outer harbours n December 26 through 21 essels.

The volume is said to be the highest tonnage handled in VPA since its inception, duly surpassing the previous record of 3,47,722 MT handled through 19 vessels in December 2019.

Chairman of the port K Rama Mohana Rao appreciated the traffic department personnel for achieving the milestone and advised the team to work hard for the continuous growth of VPA.

In meeting held with department officials on Tuesday, the VPA chairman lauded the traffic manager for his efforts towards handling record cargo in a single day. The meeting was held in the presence of deputy chairman Durgesh Kumar Dubey and secretary T Venugopal.

# కార్గో హ్యాండ్లింగ్‌లో విశాఖ పోర్టు రికార్డ్

సాక్షి, విశాఖపట్నం: విశాఖ పోర్ట్ ట్రస్ట్ మరో అరుదైన రికార్డు సాధించింది. ఒకే రోజులో అత్యధిక సరుకును హ్యాండిల్ చేసిన ఘనతను సొంతం చేసుకుంది. ఈ నెల 26న ఒక్క రోజులో రికార్డు స్థాయిలో ఇన్నర్ హార్బర్, అవుటర్ హార్బర్, ఎస్‌పీఎంల నుంచి 3,70,029 మీటర్ల సరుకును హ్యాండిల్ చేసింది. గతంలో 2019 డిసెంబర్ 2న 19 నౌకల నుంచి 3,47,722 మెట్రిక్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ చేసి విశాఖ పోర్టు రికార్డు సాధించింది. తాజాగా ఈ ఘనతను అధిగమించి విశాఖ పోర్టు ట్రస్ట్ నూతన రికార్డును నెలకొల్పింది. పోర్టు ఈ ఘనతను సాధించడంపై చైర్మన్ కె.రామమోహన్‌రావు సంతృప్తి వ్యక్తం చేశారు.



విశాఖ పోర్టులో రికార్డ్ కార్గో హ్యాండ్లింగ్‌తో సిద్ధంగా ఉన్న నౌకలు

## సరుకు రవాణాలో 'గంగవరం' ముందడుగు

పెదగంట్యాడ (గాజువాక): దేశంలోనే అతిపెద్ద లోతైన, అత్యాధునిక నౌకాశ్రయంలో ఒకటైన గంగవరం పోర్టు సరుకుల రవాణాలో మరో మైలు రాయిని సాధించింది. 16,894 మెట్రిక్ టన్నుల అల్యూమినియం బిల్లెట్లు, డబ్ల్యూఆర్‌సీలను గంగవరం పోర్టు నుంచి యునైటెడ్ స్టేట్స్‌కు రవాణా

వరం పోర్టు అసాధారణ రికార్డును 4,256 మెట్రిక్ టన్నులను 24 గంటల్లో లోడింగ్ చేసింది. వెస్సెల్ ఎంవీ ఈగల్ ట్రేడర్స్ 25,085 మెట్రిక్ టన్నులను వేదాంత కార్గో అల్యూమినియం ఇన్గోట్స్, సోవస్ తీసుకుని గంగవరం పోర్టు వద్ద లంగరు వేసింది. 24 గంటల్లో ఎంవీ మాండ్రరిన్ ఈగల్‌లో 9,078

లోడింగ్ చేయడం ద్వారా రికార్డు సృష్టించింది. అత్యధిక పరిమాణంలో ఎరువులు బ్యాగింగ్ చేసింది. అత్యధిక మెకానికల్ బ్యాగింగ్ క్వాంటిటీ 8,500 మెట్రిక్ టన్నుల లోడింగ్‌తో పాటు 1,88,857 బ్యాగులను లోడింగ్ చేయడం ద్వారా ఈ ఘనత సాధించింది. కేవలం 10 ఎంటీయూలతో 24 గంటలోనే పూర్తి చేయడం విశేషం.

# విశాఖ పోర్టు రికార్డు

## ఒక్కరోజులో 3.7 లక్షల టన్నుల కార్గో హ్యాండ్లింగ్

విశాఖపట్నం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టు సరకు హ్యాండ్లింగ్‌లో సరికొత్త రికార్డు నమోదుచేసింది. ఈ నెల 26వ తేదీన ఇన్నర్ హార్బర్, అవుటర్ హార్బర్, సింగిల్ పాయింట్ మూరింగ్ (ఆయిల్ బెర్త్)లలో 21 నౌకల ద్వారా 3,70,029 టన్నుల సరకును హ్యాండిల్ చేసింది. పోర్టు ఏర్పాటైన తరువాత ఇదే అత్యధికం. ఇంతకుముందు అంటే 2019 డిసెంబరు రెండో తేదీన 19 నౌకల ద్వారా 3,47,722 టన్నులు హ్యాండిల్ చేసింది. ఇప్పటివరకూ అదే రికార్డు. ఇప్పుడు దానిని అధిగమించామని, దీనికి కృషిచేసిన ట్రాఫిక్ విభాగాన్ని పోర్టు చైర్మన్ కె.రామమోహన్‌రావు అభినందించారు.